# పకడ్బందీగా నిమజ్జన ఏర్పాట్లు



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 12 సెప్టెంబరు, 2026 | పేజీలు :08

# చెరువుల వద్ద పకడ్బందీగా నిమజ్జన ఏర్పాట్లు

పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

గణపతి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్, కలెక్టర్



**ప్రజాపక్షం/హనుమకొండ :** గణపతి విగ్రహాల నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని కాజీపేట బంధం చెరువు, హనుమకొండ సిద్దేశ్వర గుండం,చిన్న వడ్డే పల్లి, ఉర్సు చెరువుల వద్ద గణపతి నిమజ్జన ఏర్పాట్లను పోలీస్ కమిషనర్, కలెక్టర్ లు అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా చెరువులు, గుండం వద్ద ఎన్ని వినాయక విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే అవకాశం ఉందో, గతంలో ఆయా ప్రాంతాల్లో ఎన్ని విగ్రహాలను నిమజ్జనం చేశారని అధికారులను పోలీస్ కమిషనర్ , కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సందర్భంగా అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్వేత, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... గణపతి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిమజ్జన సమయంలో అవసరమైన క్రేన్లను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. బంధం చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం చెరువులు, గుండంలో నీటి మట్టం తక్కువగా ఉన్నందున పెద్ద విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన తగిన ఏర్పాట్లు ము ందుగానే పూర్తి చేయాలని అన్నారు.చెరువు కట్ట వద్ద అవసరమైన మే రకు చదును చేసే పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. నిమజ్జనాని కి వచ్చే వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్లు బాగుండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు .నిమజ్జనానికి వచ్చే వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు. తక్కువ ఎత్తు ఉన్న విగ్రహాలను స్థానికం గానే నిమజ్జనం చేసుకొనే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.నవరాత్రులు పూర్తి కాగానే తొందరగా వినాయకులను కదిలించి నిమజ్జనంకి తరలించాలన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి దారా కవిత, ట్రాఫిక్ అడిషనల్ డిసిపిప్రభాకర్ రావు, జిడబ్ల్యు ఎంసి ఎస్ఇ రవికుమార్, హనుమకొండ ఆర్‌డిఒవెంకటేష్, డిఎంహెచ్ఒడాక్టర్ అప్పయ్య, ఎన్‌పిడిసిఎల్ ఎస్ఇ సామ్య నాయక్, సాగునీటిపారుదల శాఖ అధికారులు కిరణ్ కుమార్, మధుసూదన్ రెడ్డి, జీడబ్ల్యుఎంసి ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఆర్అండ్‌బిఇఇ దేవిక చౌహాన్, మైనింగ్ ఎడి రామాచారి, కాజీపేట తహసీల్దార్ రాజు, ఎసిపిలు ప్రశాంత్ రెడ్డి, సత్యానారాయణ, కాజీపేట పోలీస్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ

# పోరాట వారోత్సవాలకు తరలి రండి



సిపిఐ సీనియర్ నాయకులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు

**ప్రజాపక్షం/తొర్రూరు :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ సీనియర్ నాయకులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తొర్రూరు మండల కౌన్సిల్ సమావేశం, గ్రామ శాఖ కార్యదర్శుల సమావేశాన్ని డివిజన్ కేంద్రంలో విశ్రాంతి భవనంలో గణపురం లక్ష్మ ణ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఈ నెల 11 నుంచి 17 వరకు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 16న తొర్రూరు మండలంలోని అమ్మాపురం, కంఠాయపాలెం, వెంకటాపురం, హరిపిరాల, తొర్రూరులో బైక్ ర్యాలీ నిర్వహించి సమరయోధుల స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. నైజాం సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రావడంలో సీపీఐ కీలకపాత్ర పోషించిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓమ బిక్షపతి, సిపిఐ తొర్రూరు మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్‌కుమార్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శులు బూరుగు యాదగిరి, మందపురి శ్యామ్, బొల్లు శ్రీను, పేరబోయిన క్రాంతి కుమార్, గూడెల్లి ఎల్లయ్య, మంగళపల్లి చంద్రయ్య, యాకయ్య, వలసాని రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

13న మాజీ మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా పంపిణీ

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** అమర్నాథ్ యాత్రికులకు అన్నప్రసాదం అందించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కోసం సిద్దిపేటలో మట్టి వినాయకుల పంపిణీ చేయాలని గత 10 సంవత్సరాలుగా చేపడుతున్నట్లు అమర్‌నాథ్ అన్నదాన సమితి ప్రతినిధులు వెల్లడించారు. శుక్రవారం సిద్దిపేట గణేశ్‌నగర్ ప్రసన్నఆంజనేయఆలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సంస్థ ప్రతినిధులు చీకోటి మధుసూదన్, నందిని శ్రీనివాస్‌లు మాట్లాడారు. ఈనెల 14 న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని 13న ఆదివారం సిద్దిపేట కొత్త వెంకటేశ్వరాలయం వద్ద వినాయక మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటలకు మాజీ మంత్రి వర్యులు, సిద్దిపేట శాసన సభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారి చేతులమీదుగా వినాయక మట్టి విగ్రహాల ప్రతిమలను పంపిణి చేయనున్నట్లు తెలిపారు. సిద్దిపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు మట్టి విగ్రహాలను స్వీకరించాలని కోరారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతికి పూజలు చేసి వాతావరణం కాలుష్యము పాడవకుండా ఉంది అందరూ శ్రద్ధ వహించాలన్నారు. అందరి బాగు కోరుతూ ఈ మట్టి వినాయకుల పంపిణీ చేస్తున్నాము అని ఇట్టి అవకాశం భక్తులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములోఅమర్‌నాథ్ అన్నదాన సమితి ట్రస్టు ముఖ్య సలహాదారు కాచం కాశినాథ్, కోశాధికారి గుబ్బ లింగ మూర్తి, పి ఆర్ ఓ పోశెట్టి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు గోపిశెట్టి శరబయ్య, అయిత రత్నాకర్, సహాయ కార్యదర్శి చింత శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పోశెట్టి శ్రీనివాస్, కటకం సత్యానారాయణ, కూర శ్రీనివాస్, సభ్యులు వెనిశెట్టి శరబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి యాక్షన్ ప్లాన్ 2025–26

# పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి



**ప్రజాపక్షం/ జనగామ:** ఎస్సీ యాక్షన ప్లాన్ 2025–26 అమలులో పెండింగ్‌లో ఉన్న పనులను వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు సకాలంలో ప్రయోజనాలకు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్‌సియాక్షన్ ప్లాన్ అమలుపై సంబంధిత అధికారులతోకలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోఎస్‌సికార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఎలక్ట్రికల్ వెహికిల్2, ఎలక్ట్రికల్ వేహికల్ 3, సోలార్ పంప్ సెట్, పాలిచ్చే పాడి పశువులు పథకాల పెండింగ్‌ను వెంటనే పూర్తి చేయాలని ఎంపిడిఒలను ఆదేశించారు. పథకాల ఎంపికైన లబ్ధిదారుల పేర్లపై సంబంభిత బ్యాంక్‌ల్లో కొత బ్యాంక్ ఖాతాలు తెరిపించి వాటికి సకాలంలో పూర్తి చేయాలని లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు సూచించారు. అన్ని పెండింగ్ ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. సోలార్ పంప్ సెట్‌ల మంజూరు, అమలు ప్రక్రియ వేగవంతం చేయాలని, ఇతర పథకాల అమలులో ఉన్న పెండింగ్ అంశాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రతిభ, అఇన్న మండలాల ఎంపిడిఒలు, జనగామ, స్టేషన్‌ఘనపూర్ కమీషనర్లు రాజశేఖర్‌రెడ్డి, రాధాకృష్ణ, పశుసంవర్ధకశాఖ అధికారి మురళీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**ఆయూష్ వైద్య సేవలు ప్రజలకు సమర్ధవంతంగా అందించాలి**

ఆయుష్ వైద్య సేవలు ప్రజలకు సమర్ధవంతంగా అందించాలని జి ల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మిని కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత అధికారులో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయుష్ శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల అమలు జిల్లాలో డెస్పెన్సరీల ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆయుష్ వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఆయుష్ డిస్పెన్సరీల మౌళిక వసతులను అభివృద్ధి చేయాలని సూచించారు. జనగామ, స్టేషన్‌ఘనపూర్ మున్సిపాల్టీలలో జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆయుష్ వైద్య శిభిరాలు నిర్వయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా, వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వాణిశ్రీ, జిల్లా ఆయుష్ కోఆర్డినేటర్ డాక్టర్ మమత, ఆయుష్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొండూరు గౌడ సంఘం అధ్యక్షుడిగా ఎల్లా గౌడ్

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కొండూరు గ్రామంలో గౌడ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడిగా పుల్ల ఎల్లాగౌడ్, ఉపాధ్యక్షుడిగా పుల్ల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా పంతంగి యాకయ్య, కోశాధికారి గిరగాని వేణులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పులి అంజయ్య, పంతంగి రాములు, గిరకత్తుల కొమురయ్య, పంతంగి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాకాల సరస్సులోకి నీటి నిలిపివేతపై బిఆర్ఎస్ నేతల ఆగ్రహం

**ప్రజాపక్షం/ఖానాపురం:** పాఖాల సరస్సులోకి ఎలాంటి కారణాలు లేకుండా బుధవారం సాయంత్రం నుండి రామప్ప పంప్ హౌస్ వద్ద మోటార్లను ఆపి నీటి విడుదల నిలిపివేయడంపై బిఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తపరిచారు. చెరువు పూర్తిగా నిండకముందే నీటిని నిలిపివేయడం వలన రైతులకు ఇబ్బందులు తలెత్తుతాయని ఆగ్రహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాశ్‌రావు, మాజీ ఎఎంసి చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఓడిసిఎంఎస్ గుగులోతు రామస్వామినాయక్, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని అప్‌గ్రేడ్ చేయాలి

**ప్రజాపక్షం/నెక్కొండ:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి) 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని మాజీ ఎంపిపి, తెలంగాణ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యుడు, జిల్లా స్థాయి భారత రాష్ట్ర సమితి నాయకుడు గటిక అజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. మండల జనాభా, గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పిహెచ్‌సిని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తే మెరుగైన వైద్య సేవలు స్థానికంగానే అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/గూడూరు;**సానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటి మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ మండల కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గూడూరు సామాజీక ఆరోగ్య కేంద్రంలో ఆ సంఘం శుక్రవారం నిర్వహించారు.అనంతరం నూతన కమిటిని ఎన్నుకున్నారు.అధ్యక్షురాలు బానోత్ రంగమ్మ ప్రధాన కార్యదర్శి బొంత సరోజ ఉపాధ్యక్షులు బుర్క శ్రీకాంత్ కొశాధికారిగా రాసమల్ల లోకేష్ కార్యవర్గ సభ్యులుగా గుగులోత్ సురేష్ బానోత్ లక్ష్మీ రాసమల్ల స్వరూప లావణ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సంఘం రాష్ట్ర కార్యదర్శ కిరణ్ కుమార్ హాజరై మాట్లాడుతూతమ న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న హైదరాబాద్ పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాయపురం శేఖర్ జిల్లా ప్రధాన కార్మదర్శి అనూష జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మగాని సాంబయ్య జిల్లా సహాయ కార్యదర్శులుగా బోనోత్ వీరన్న శ్రీలేఖ సునిత తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్, హనుమకొండలో ఉద్యోగుల ర్యాలీలు




**ప్రజాపక్షం/హనుమకొండ :** యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు శుక్రవారం దేశవ్యాప్తంగా నిర్వహించిన బ్యాంకు ఉద్యోగుల సమ్మెలో భాగంగా హనుమకొండ, వరంగల్‌లో ఉద్యోగులు విధులు బహిష్కరించి పెద్ద ఎత్తున సమ్మె చేపట్టారు. నల్ల బ్యాడ్జీలతో ఆందోళనలో పాల్గొన్నారు. న్యాయమైన తమ డిమాండ్లు పరిష్కరించాలని కదం తొక్కారు. హనుమకొండలో అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీగా వచ్చిన ఉద్యోగులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఆయా బ్యాంకుల ఎదుట ధర్నాలు నిర్వహించి నిరసన తెలిపారు.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంతో పాటు బ్యాంకింగ్ రంగ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. బ్యాంకింగ్ రంగంలో ప్రైవేటీకరణను తక్షణమే నిలిపివేయాలని, ప్రభుత్వ రంగ బ్యాంకులను పరిరక్షించాలని ఉద్యోగులు నినదించారు. ఉద్యోగుల హక్కులను కాపాడడంతో పాటు ప్రజా బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. వరంగల్ లో జరిగిన కార్యక్రమంలో ఎస్‌బీఐ అధికారుల సంఘం డీజీఎస్ వై. ప్రవీణ్ కుమార్, అవార్డు స్టాఫ్ డీజీఎస్ సి.హెచ్. సంతోష్ కుమార్, ఓబీసీ డీజీఎస్ రజనీకాంత్, సేవా డీజీఎస్ రమణతో పాటు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

**వరంగల్,హనుమకొండలో సమ్మె ఎఫెక్ట్**

బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు దిగడంతో శుక్రవారం బ్యాంకింగ్ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి.

## సూరారం గ్రామానికి అండర్‌పాస్ నిర్మించాలి



**ప్రజాపక్షం /ఎల్కతుర్తి :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామానికి వెళ్లేందుకు ఎన్‌హె చ్–563 రహదారి వద్ద సరైన మార్గం లేక గ్రామస్థులు, రై తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సూరారం స్టే జ్ వద్ద గ్రామంలోకి వెళ్లేందుకు సరైన దారి లేకపోవడంతో నిత్యం సమస్యలు ఎదురవుతున్నాయని గ్రామస్థులు ఆవేద న వ్యక్తం చేశారు.ఈ సమస్యపై సూరారం గ్రామానికి చె ందిన ప్రైవేట్ టీచర్ బచ్చు రాజేశ్వర్‌రావుతో పాటు పలువు రు గ్రామస్థులు ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు వి నతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ శుక్రవారం సంబంధిత అధికారులను సూరారం గ్రామానికి ప ంపించారు.ఎన్‌హెచ్–563 అధికారులు, ట్రాఫిక్ ఏసిపి, ఎల్కతుర్తి ఎస్ఐనరసింహారావు, కానిస్టేబుల్ బక్కన్న తదితరులు గ్రామానికి చేరుకుని రైతులు, గ్రామస్థులతో మా ట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రా మస్థులు మాట్లాడుతూ.. సూరారం నుంచి హనుమకొండకు వెళ్లి తిరిగి బస్సులో సూరారం స్టేజ్ వద్ద దిగిన అనంతరం గ్రామంలోకి రావడానికి సరైన దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తక్కళ్లపల్లి సంపత్‌రావు, మాసాడి లింగారావు, బచ్చు రాజేశ్వర్‌రావు, సాబీర్‌తో పాటు పలువురు గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

## పసలేని మండల సర్వ సభ్య సమావేశం





**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండల కేంద్రంలో సర్వసభ సమావేశం శుక్రవారం రోజున జరిగినది.ఈ స మావేశానికి పలు గ్రామాల సర్పంచులు గ్రామ కార్యదర్శు లు కొంతమంది అధికారులు గైరాజర్ కావడంతో పసలేని సర్వ సమావేశంగా మారింది. సర్పంచ్‌లకు అధికారులు కనీస సమాచారం కూడా ఇవ్వట్లేదని అధికారులపై అధికార పా ర్టీ సర్పంచ్‌లు నిలదీశారు. ఇప్పటికైనా అధికారులు తీరు మారాలని వారు పేర్కొన్నారు. నాగయ్య పల్లె సర్పంచ్ గుండాల క్రాంతి మాట్లాడుతూ ఆత్మకూర్ ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డిని స్మార్ట్ కార్డులు ఎందుకు పంచడం లేదని అడగడంతో స్థానిక ఎమ్మార్వో స్మార్ట్ కార్డులు ప్రింట్ గ్రామాల పేర్లు తప్పుగా ముద్రించి వచ్చాయని వాటిని సరిచేసిన తర్వాతే స్మార్ట్ కార్డులు అన్ని గ్రామాలకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.పెద్దాపూర్ సర్పంచ్ ఎలకటి రవి మాట్లాడుతూ ఐసిడిఎస్ అధికారులు ఇష్ట రాజ్యాంగ అప్లికేషన్ల పేరుతో మారుస్తున్నారని అధికారులపై ఆయన మండిపడ్డాడు.ఆత్మకూర్ ఎంపిడిఒమాట్లాడుతూ విబిజి రాంజీ పనులను గ్రామ సర్పచ్‌లు గ్రామసభలు నిర్వహించి వాటి ద్వారా అన్ని రకాల పనులను చేర్చుటకు తీర్మానించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. స్థానిక ఎమ్మార్వో ఎన్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న నాలుగు గ్రామాల్లో భూముల రీ సర్వే కార్యక్రమానికి గ్రామ రైతులు సర్పంచ్‌లు అందరు కలిసి సర్వే సరైన సమయంలో పూర్తి చేసుకొనుటకు గ్రామ రైతులు సర్పంచు లు సహకరించాలని తెలిపారు.

**సర్వసభ సమావేశానికి రాని పలువురు సర్పంచులు**

నీరుకుల్లా, తిరుమలగిరి, హౌస్ బుజ్గూరు, లింగమడుగుపల్లి, కొత్తగట్టు, మల్కపేట సర్పంచులు సర్వసభ సమావేశానికి హాజరు కాలేకపోయినా వచ్చే సమావేశానికి సర్పంచ్‌లందరూ హాజరుకావాలని మండల స్పెషల్ ఆఫీసర్ బి నిర్మల తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులందరూ పంచాయతీ కార్యదర్శులు పలువురు సర్పంచ్‌లందరూ పాల్గొన్నారు.

## తెలుగు, కన్నడ భాషలలో ‘‘పినాక’’ సినిమా చిత్రీకరణ

### అక్టోబర్ 2న విడుదలకు సన్నాహాలు



**ప్రజాపక్షం/వెంకటాపూర్ (రామప్ప) :** పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్, టీజీ కృతి ప్రసాద్ కలిసి స్గంయుక్తంగా నిర్మిస్తున్న కన్నడ, తెలుగు భాషలలో పినాక మూవీ సినిమా శుక్రవారం రెండవ రోజు పాలంపేట గ్రామంలోని ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయంలో షూటింగ్ చిత్రీకరణ జరుగుతుందని దర్శకుడు ధనుంజయ పలు సెట్టింగులు పొందుపరిచి హీరో గణేష్ పై పలు సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా దర్శకుడు ధనుంజయ మాట్లాడుతూ ఈ చిత్రం కన్నడ తెలుగు భాషల్లో చేస్తున్నామని, ఈ చిత్రం ఒక సంరక్షణ వంశాన్ని అనుసరిస్తూ రెండు విభిన్న యుగ్గాలలో" సాగే పౌరాణిక ఫాంటసీ చిత్రం అని, సినిమా పేరు పినాక అని తెలిపారు. ఇందులో నటుడు గణేష్ ఒక పరివర్తనాత్మకమైన ప్రధాన పాత్ర పోషిస్తున్నాడని అన్నారు. హీరో, హీరోయిన్లుగా గణేష్, నయన్ సారిక నటిస్తున్నారని, ఇంకా ఈ సినిమాలో సాధు కోకిల, రాఘయన రఘు, అర్చన అయ్యర్, గిరి, శివన్న, శ్రీనివాసు మూర్తి తదితరులు నటిస్తున్న ఈ సినిమా అక్టోబర్ 2న విడుదల చేయబోతున్నట్లు దర్శకుడు తెలిపారు. ఈ సినిమా రామప్పలో మూడు రోజులపాటు చిత్రీకరణ జరుగుతుందని పేర్కొన్నారు. ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామి వారినీ దర్శించుకుని దేవాలయం యొక్క విశిష్టతను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రామప్ప దేవాలయం కార్యనిర్వాహణాధికారి ఇమ్మడి భాస్కర్, గైడ్ లు విజయ్ కుమార్, వెంకటేష్, టూరిస్ట్ పోలీసులు పురావస్తు, టూరిజం, దేవదాయ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని తహసీల్దార్‌కు వినతి



**ప్రజాపక్షం/పరకాల :** పరకాల పట్టణంలోని వంద పడకల ఆసుపత్రి భవనం ప్రహరి గోడను అనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం భార తీయ జనతా పార్టీకి చెందిన 15వ వార్డు కౌన్సిలర్ కుక్కల విజయ్ కు మార్, 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి అక్కడ ప్రభుత్వ స్థలం ఉందని బిజెపి గుర్తించి బోర్డును ఏర్పాటు చేసిందని దాన్ని కొందరు అక్కడ లేకుండా చేశారని 15వ వార్డు కౌన్సిలర్ కుక్కల విజయ్ కు మార్ తాసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. సర్వేనెంబర్ 950 లో గల వి లువైన ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపా డాలని వారు అభివృద్ధి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణా చారి, భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ తో పాటు పాల్గొన్నారు.

## డ్రోన్ ద్వారా మందుల పిచికారీ



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** హసన్‌పర్తి మండలం నాగారం గ్రామానికి చెందిన రైతు నేతాని ఉమారెడ్డి కంది చేనులో నిర్వహించిన ఫామ్ స్కూల్ కార్యక్రమంలో భాగంగా, కంది పంటలో ఆకు ముడత,ఆకు జాలీ పురుగు నివారణకు శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా వేపనూనె, క్లోరిపైరిఫాస్ మందులను పిచికారీ చేశా రు. డ్రోన్ ద్వారా పిచికారీ చేయడం వల్ల తక్కువ సమయంలో పంటకు స మానంగా మందులు అందించడంతో పాటు రైతులకు సమయం, శ్ర మ ఆదా అవుతుందని మండల వ్యవసాయ అధికారి అడ్లూరి అనూ రాధ తెలిపారు.హసన్ పర్తి వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, కమ లాపూర్ వ్యవసాయ శాఖ అధికారి వేణు, నాగారం వ్యవసాయ విస్త రణ అధికారులు, ఎఇఓ శైలజ, నాగారం గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుల తయారీ వర్క్ షాప్

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** చిన్నారులలోని చిత్ర కళా నైపుణ్యాలను వెలికి తీసే దిశగా నాలుగు సంవత్సరాలుగా కళకు అంకితం అయి, చిత్ర కళకు సేవ చేస్తూ, ఎందరో చిన్నారులకు మెళకువలు నేర్పిస్తూ, శిక్షణ అందిస్తున్న సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ, హెల్పింగ్ సొసైటీ హనుమకొండ ఈ సారి పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మట్టి వినాయకుల తయారీలో వర్క్ షాప్ నిర్వహించబోతుందని,5 సంవత్సరాలు పైబడిన వారు పాల్గొనవచ్చని,వినాయకుని తయారీకి మట్టి సమకురుస్తామని,పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్రాలు అందిస్తామని అకాడమీ డైరెక్టర్ డాక్టర్ మంజుల సాగంటి ఒక ప్రకటనలో తెలిపారు.

## అక్రమ అరెస్టులను ఖండించాలి



**ప్రజాపక్షం/నర్సంపేట:** ఆశా వర్కర్లకు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన డిమాండ్లను 1000 రోజులు గడిచినా నేటికి పరిష్కారం కాలేదు అని ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో చర్చించి ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన ఆశాలకు నెలకు 18 వేల రూపాయలు వేతనం, సామాజిక భద్రత, అమలు చేయాలని కోరితే అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించడానికి హైదరాబాద్‌కు వెళ్తుంటే ఆశా వర్కర్లును, బిఆర్‌టియూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజును అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని ప్రజాస్వామిక వాదులు, మేధావులు తీవ్రంగా ఖండించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన లేదని పోలీస్ ఆధ్వర్యంలో నిర్బంధం కొనసాగుతోందని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లు కొత్త డిమాండ్స్ కోరడం లేదని, జాబ్ చార్ట్ లో ఉన్న విధులు నిర్వర్తిస్తామని, పారితోషికాలు కాకుండా ఫిక్స్ వేతనాలు ఇస్తామని చెప్పినవే అమలు చేయమని అడుగుతున్నారని అన్నారు. ఇలానే నిర్బంధలు కొనసాగుతే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు

# ప్రజా సమస్యల పరిష్కారంలో సమష్టిగా పని చేద్దాం

## ములుగులో ప్రింట్ జర్నలిస్టుల మైత్రి సమావేశం



**ప్రజాపక్షం/ములుగు:** ప్రజా సమస్యల పరిష్కారానికి సమష్టిగా పనిచేస్తూ ప్రజల పక్షాన నిలవాలని ములుగు జిల్లా కేంద్రంలోని ప్రింట్ జర్నలిస్టులు నిర్ణయించారు. వృత్తిపరమైన ఐక్యత, పరస్పర సహకారంతో ముందుకు సాగడంతో పాటు జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేయాలని తీర్మాణించారు. ఈ మేరకు శుక్రవారం ములుగులో ప్రింట్ జర్నలిస్టుల మైత్రి సమావేశం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. సమావేశంలో జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలు, విధి నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులు, జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. విధి నిర్వహణలో ఏ ఒక్క జర్నలిస్టుకు ఇబ్బంది ఎదురైనా అందరూ ఐక్యంగా అండగా నిలవాలని నిర్ణయించారు. ములుగు జిల్లాలోని మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో గిరిజనులు, నిరుపేదలు ఎదుర్కొంటున్న సమస్యలను మరింత సమర్థవంతంగా వెలుగులోకి తీసుకురావాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ప్రింట్ మీడియాపై ఉన్న విశ్వసనీయతను కాపాడేలా వాస్తవాధారిత వార్తలకు ప్రాధాన్యం ఇవ్వాలని జర్నలిస్టులు నిర్ణయించారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం సమిష్టిగా ముందుకు సాగాలని, వృత్తిపరమైన సమస్యలను పరస్పర సహకారంతో పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. జర్నలిస్టుల మధ్య మైత్రి, స్నేహభావాన్ని మరింత బలోపేతం చేసేలా భవిష్యత్తులోనూ సమావేశాలు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు రామిడి కృష్ణారెడ్డి, బేతి సంపత్, అలుగొండ రమేష్, పృథ్వి, సుమన్, మారు రాజు, ఎలగందుల కొమురయ్య, ఎలగందుల శంకర్, చుంచు రమేష్, వెంకన్న, దివాకర్, జి శ్రీధర్, సంపత్, బిక్షపతి, శ్రీధర్‌రావు, తిరుమలరెడ్డి, సత్యం,పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులను స్మరించుకోవాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దురాగతాలకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగాలను నేటి, భవిష్యత్ తరాలు స్మరించుకోవాలని సిపి(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శుక్రవారం గోపాల్‌నగర్‌లో కామ్రేడ్ గోపాల్ రెడ్డి స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను యువత ప్రశ్నించాలని, పోరాట స్పూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపి(ఐ)ఎం నాయకులు అబ్బాస్, మోకు కనకారెడ్డి, రాపర్తి రాజు, ఇర్రి అహల్య, బొట్ల శేఖర్,విజేందర్, గోపి, జ్యోతి, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలలో డిజెకు అనుమతి లేదు

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదని తరిగొప్పుల ఎస్ఐ శ్రీదేవి తెలిపారు. శుక్రవారం తరిగొప్పుల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో డీజేలకు సబంధించిన 9 మంది వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీదేవి మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలకు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు, విద్యార్థులకు, వృద్దులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవ నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.

# రైతుల నీటి సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని రైతుల నీటి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపి మండల అద్యక్షుడు కోరుకొప్పుల నాగేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఉప్పుగల్లు రిజర్వాయర్ ఉన్నప్పటికీ కాలువల నిర్మాణం ఏళ్లుగా కొనసాగుతుండడంతో రైతులకు సాగు నీరు అందడం లేదన్నారు. భూగర్భజలాలు అడుగంటడం, విద్యుత్ సమస్యలతో మోటార్లు కాలిపోవడం, నీరందక నార్లు ఎండిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రిజర్వాయర్ నుండి తూముల ద్వారా చెరువులు నింపాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులను ఏకంచేసి ఉద్యమం చేపడామని హెచ్చరించారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండల ప్రత్యేక అధికారి కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం గోవిందరావుపేట రైతు వేదికలో మండల స్థాయి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని గ్రామ సర్పంచ్‌లు పంచాయితీ కార్యదర్శులు మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.సమావేశంలో ఎంపిడిఓ వరుణ్ కుమార్ తహసీల్దార్ సృజన్ కుమార్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గోపీచంద్ మండల వ్యవసాయఅధికారి జితేందర్ రెడ్డి సిడిపిఒ ములుగు గ్రామాల సర్పంచుల పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ గ్రామాల్లో బాల్యవివిహాహాలను పూర్తిగా నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సర్పంచులను కోరారు. గ్రామాల్లో ఎదురువుతున్న సమస్యలను సర్పంచ్‌లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.గ్రామాల అభివృద్ధికి సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు అధాకారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సమావేశంలో కోరారు.

# కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** తెలంగాణకు కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అనే భావన ప్రజల్లో బలంగా ఉందన్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ వినోద్ తో పాటు పలువురు గ్రామస్తులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మండల మాజీ అధ్యక్షుడు బల్గురి తిరుపతిరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జడ్పీ మాజీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి సమక్షంలో వారు పార్టీలో చేరగా, గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ, తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అనే భావన ప్రజల్లో బలంగా ఉందన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే తెలంగాణకు మేలు జరుగుతుందనే అభిప్రాయం రోజురోజుకూ బలపడుతోందన్నారు. గండ్ర జ్యోతి మాట్లాడుతూ, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. గండ్ర వెంకటరమణారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పార్టీ భేదాలు లేకుండా లిఫ్ట్ ఇరిగేషన్లు, చెక్ డ్యామ్ లు, మొగుళ్లపల్లి బ్రిడ్జి వంటి అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. రైతు భరోసా, రైతు బీమా, సన్న వడ్ల బోనస్ హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పార్టీలో చేరిన వారిలో గండు శ్రీనివాస్, ఆకుతోట వీరస్వామి, పాల రమేష్, తోడేటి రాజు, భైరగాని బాపులు, గుర్రపు రాంబాబు, దూడపాక స్వామి, రఘుపతి, ప్రవీణ్, శ్రీపతి తిరుపతి తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

## అల్లర్లు కాదు -అభివృద్ధి మా ధ్యేయం



**ప్రజాపక్షం/టేకుమట్ల:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి ,సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుంటే ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికి బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ వేదీకగా కుట్రపూరీత రాజకీయాలకు పాల్పడుతోందని మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి కృష్ణరెడ్డి మండిపడ్డారు.టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అదేశాల మేరకు టేరకు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ధర్న నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయాన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికి ఉందని తెలంగాణ శాసనసభ గౌరవన్ని రాజ్యాంగం ప్రసాధించిన స్పీకర్ పీఠన్ని కించపరిచేవిధంగా బీఆర్ఎస్ ఎమ్మేల్యేలు వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు.ఎర్రవెల్లిలో కెఆర్ ఫామ్‌హౌజ్ వద్ద దళిత సోదరులు నడిచారని పసుపు నీటితో నేలను కడగడం ఇది కేవలం ఒక వర్గాన్ని అవమానించడం కాదు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమానించడం.దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి ఫ్యూడల్ ,మనువాద పోకడలను తెలంగాణ సమాజం ఎన్నడు సహించదు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్,సర్పంచులు,మాజీ నాయకులు,మండలనాయకులుపాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



**ప్రజాపక్షం/తాడ్వాయి :** విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ములుగు జిల్లా వ్యవసాయ కమిటీ చైర్మెన్ రేగ కళ్యాణి అన్నారు. శుక్రవారం తాడ్వాయి మండల కేంద్రంలో నిర్వహించిన 70వ మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడా ఉత్సవాలు, ఎంపిక పోటీలకు ఆమె ముఖ్య అథితిగా హాజరై పోటీల్లో గెలుపొందిన విజేతలకుబహుమతులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ములు గు జిల్లా క్రీడాకారుల అభివృద్ధి కోసం మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో జిల్లాలో త్వరలోనే స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు కానుందని పేర్కొన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వ్యాయామఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నా రు.

# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/మంగపేట:** మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి (ఉపాధ్యాయ దినోత్సవం) పురస్కరించుకొని మంగపేట మండలంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను మండల విద్యాధికారిని పొడెం మేనక అధ్యక్షతన గజమాలతో సత్కరించి, శాలువా కప్పి, జ్ఞాపిక ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంగపేట తహసీల్దార్ తోట రవీందర్ హాజరయ్యారు. ఈ వేడుకలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ కొంపెల్లి భిక్షం గౌడ్ తొండెపు శ్రీలక్ష్మి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణకెజిబివి ప్రత్యేక అధికారి పాయం భాగ్యలక్ష్మి యూనియన్ నాయకులు పిఆర్ టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చందా భద్రయ్య, మద్దెల నాగేశ్వరరావు, యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుండం పురుషోత్తం మాలోతు రాజు, జబ్బ రవి, కే.మాధవరావు, చంద రఘుపతి, వజ్జా విష్ణుమూర్తి, తేజవత్ సూక్యలతో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వావిలాల గ్రామంలో డిజిటల్ క్రాప్ సర్వే

**ప్రజాపక్షం/పాలకుర్తి:** కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న డిజిటల్ క్రాప్ సర్వేని శుక్రవారం మండలంలోని వావిలాల గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మి ప్రవళిక పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ఈ సర్వేలో భాగంగా గ్రామానికి ఒక వాలంటీర్‌ను పెట్టడం జరిగిందని ఆయన ప్రతి ఒక్క సర్వే సబ్ నంబర్‌కి వెళ్లి రైతు పంట పొలంలో ఏ పంట వేశారో, ఫోటో తీసి ఆన్‌లైన్ చెయ్యవలసి ఉంటుందని ఆమె చెప్పారు. సర్వే వల్ల రైతులు పండించిన పంటలు అమ్ముకోవడం, పంటలకు అవసరమైన ఎరువులు సబ్సిడీలతో కొనుగోలు చేసుకోవడం సులభంగా జరుగుతుందని ఆమె అన్నారు. ఈ సర్వేలో రైతు దొంగరి మహేందర్ వేసిన వరి పంటకి వచ్చిన తెగులు, చీడపీడల నివారణకు సరైన మందులు పిచికారి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలోడిసిఎస్ సర్వేయర్ సందీప్, రైతు భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తి సర్కిల్ పరిధిలో జరుగనున్న గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య అన్నారు. శుక్రవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో పాలకుర్తి, కొడకండ్ల మండలాల పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులు డీజే ఆపరేటర్లతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో సీఐ భరత్ సుమన్, పాలకుర్తి, కొడకండ్ల ఎస్ఐలు పవన్ కుమార్, రాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే చర్యలపై ఆవేదన

ప్రజాపక్షం/నెక్కొండ: దళితుల పట్ల వివక్షకు తావులేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సమయంలో, వారిని కించపరిచేలా భావించే వ్యాఖ్యలు, ప్రకటనలు రావడం పట్ల పలు దళిత సంఘాలు, వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఇటీవల మాజీ సిఎం కెసిఆర్ ఫామ్‌హౌస్ వద్ద చోటు చేసుకున్న పరిణామాలపై భారత రాష్ట్ర సమితి చేసిన ప్రకటనలో స్థలాన్ని పసుపు నీళ్లతో శుద్ధిచేశామని పేర్కొనడం సామాజిక వర్గాల్లో చర్చకు దారి తీసింది. రాజకీయ భేదాలు ఏమైనప్పటికీ, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసే విధంగా ఎలాంటి వ్యాఖ్యలు, ప్రకటనలు ఉండకూడదని వారు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత పార్టీ ముఖ్య నాయకులు స్పందించి, దళితుల మనోభావాలను గౌరవించేలా స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. సామాజిక వివక్షకు వ్యతిరేకంగా రాజ్యాంగం అందించిన సమానత్వ విలువలను అన్ని రాజకీయ పార్టీలు, నాయకులు గౌరవించాలని, ప్రజల మధ్య విభజనకు దారితీసే భావనలను ప్రోత్సహించకుండా బాధ్యతాయుతమైన భాషను ఉపయోగించాలని దళిత వర్గాలు కోరుతున్నాయి.

## స్టార్టర్లు, వైర్లు ఎత్తుకపోతున్నారు

ప్రజాపక్షం/కమలాపూర్: రాత్రిపూట గుర్తు తెలియని దుండగులు వ్యవసాయ బావుల వద్ద ఉన్న స్టార్టర్లు వాటికి సంబంధించిన విద్యుత్ వైర్లను ఎత్తుకెళ్తున్నారని కమలాపూర్ మండలం గూడూరు గ్రామ రైతులు నరిగే ఓదెలు, రవి, వసంత, రమేష్, బిక్షపతి, భాస్కర్‌తోపాటు పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజుల నుంచి గ్రామ శివారులోని వ్యవసాయ బావుల వద్ద ఉన్న విద్యుత్ వైర్లను కట్ చేసి అందులోని కాపర్, మోటార్లకు సంబంధించిన స్టార్టర్లను ఎత్తుకెళ్ళడం వల్ల సుమారు రూ. 1000 నుంచి రూ. 4000 వరకు నష్టం వాటిల్లుతుందని, వెంటనే కమలాపూర్ పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి దుండగులను గుర్తించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అసెంబ్లీ ముట్టడికి వెళ్లే ఆశా వర్కర్ల అరెస్టు



ప్రజాపక్షం/కమలాపూర్: ఆశ వర్కర్లు వారి యొక్క వేతనాలను పెంచాలని హైదరాబాద్‌లో జరిగే అసెంబ్లీ సమావేశాలలో తమ సమస్యలు పరిష్కరించాలని ఆశ వర్కర్ల పిలుపు మేరకు కమలాపూర్ మండలంలోని కన్నూర్, గుండేడు, శనిగరం, భీంపల్లి, కమలాపూర్, ఉప్పల్ గ్రామాల నుంచి హైదరాబాద్‌కు తరలివెళ్ళే ఆశ వర్కర్లను కమలాపూర్ పోలీసులు అరెస్టు చేసి సాయంత్రం విడుదల చేసినట్లు కమలాపూర్ సిఐ నవీన్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు.

# అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి




ప్రజాపక్షం/మహాదేవపూర్: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఒ రవీంద్రనాథ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలస్థాయి అధికారులు మండలంలోని అభివృద్ధి, సంక్షేమ పనులపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా హౌజింగ్ఏఇమాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసినిందిరమ్మ గృహ నిర్మాణాలను లబ్ధిదారుల భాగస్వామ్యంతో వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అదనపు కార్యనిర్వహణ అధికారి మాట్లాడుతూ విబిజి రాంజీ పథకం క్రింద గ్రామాల్లో చేపట్టాల్సిన నూతన పనులను తప్పనిసరిగా గ్రామ సభల ద్వారానే ఎంపిక చేయాలని తెలిపారు. గ్రామసభల్లో సంబంధిత కన్వర్జెన్సీ శాఖల అధికారులు పాల్గొని ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఎంపిడిఒ రవీంద్రనాథ్ మాట్లాడుతూ గ్రామ సభల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పనుల ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి వేదికను వినియోగించుకునేలా చైతన్యం తేవాలని, అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను తక్షణ పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మార్కెట్ కమిటీ చైర్మెన్ పంతకాని తిరుమల, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి, మండల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ హైస్కూల్‌పై సమగ్ర విచారణ

### డిఇఒకు బిఎస్ఎఫ్ నేత కాడపాక రాజశేఖర్ వర్మ వినతి



ప్రజాపక్షం/ములుగు: ములుగు జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ హైస్కూల్‌పై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్(బిఎస్ఎఫ్) జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం డిఇఒకు వి నతిపత్రం అందజేశారు. ఒక ప్రాంతంలో అనుమతి పొంది మరో ప్రాంతంలో పాఠశాల నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. బ్రిలియంట్ హైస్కూల్ రెసిడెన్షియల్ క్యాంపస్‌లోని విద్యార్థులను ప్రేమనగర్‌లోని వివేకవర్ధిని పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసినట్లు ఆరోపించారు. ఇందుకు విద్యాశాఖ నుండి అనుమతులు ఉన్నాయా? లేదా ? అనే అంశంపై క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని కోరారు. విద్యార్థుల భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, పాఠశాల ప్రాంగణంలో ఫైర్ సేఫ్టీ, అత్యవసర మార్గాలు తదితర భద్రతా ప్రమాణాలు ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయుల విద్యార్హతలు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు, తాగునీరు, పరిశుభ్రత, ఇతర మౌలిక వసతులపై అధికారులు పరిశీలన చేయాలని కోరారు. విద్యార్థుల రవాణాకు వినియోగిస్తున్న పాఠశాల బస్సుల ఫిట్‌నెస్, రిజిస్ట్రేషన్, అనుమతులు, భద్రతా ప్రమాణాలపై రవాణాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని రాజశేఖర్‌వర్మ కోరారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్నట్లు తేలితే చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బిఎస్ఎఫ్ తరుపున పోరాటం కొనసాగిస్తామని రాజశేఖర్‌వర్మ స్పష్టం చేశారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులే మేలు

### హైస్కూల్ హెచ్‌ఎం శ్రీరామ్ రఘుపతి



ప్రజాపక్షం/చిట్యాల: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక రాబోయే వినాయకులే మేలని చిట్యాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి అన్నారు. చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జడ్పిహెచ్ఎస్ చిట్యాల ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో శుక్రవారం పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయించి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన విగ్రహాలు, రసాయన రంగుల వినియోగం వలన జలవనరులు కలుషితమై పర్యావరణానికి హాని కలుగుతుందని ఉపాధ్యాయులు వివరించారు. ప్రతిభ కనబరిచి ఉత్తమ మట్టి వినాయక విగ్రహాలను రూపొందించిన విద్యార్థులకు జీవశాస్త్ర ఉపాధ్యాయులు కూచనపల్లి శ్రీనివాస్ బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బొమ్మ రాజమౌళి, బిట్ల సరళాదేవి, నీలిమారెడ్డి, కుచనపల్లి శ్రీనివాస్, సాంబారు రాంనారాయణ, విజయలక్ష్మి కల్పన, బుర్ర సదయ్య, ఉస్మాన్ అలీ, మోరిశెట్టి సుజాత, గడ్డం శంకర్, సూదం సాంబమూర్తి, మౌనిక, లలిత, విద్యార్థులు, పాల్గొన్నారు.

# బిసి మహిళా చైర్ పర్సన్‌పై విమర్శలు తగవు

ప్రజాపక్షం /జనగామ : జనగామ మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఎన్నికైన బిసి మహిళ కడకంచి బాలమణిపై బిఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు విమర్శలు తగవు అని కాంగ్రెస్ జిల్లా నాయకులు, కౌన్సిలర్లు అన్నారు. మున్సిపల్ ఏర్పడినప్పటికి నుండి ఒక బిసి మహిళలు ఈ దఫా అవకాశం వచ్చిందని, ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు మహిళ అని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని వారు మండిపడ్డారు. శుక్రవారం కాంగ్రెస్ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వంగాల మల్లారెడ్డి, కౌన్సిలర్లు రజిత, మంత్రి సుమలతలు బిఆర్ఎస్ కౌన్సిలర్ల తీరుపై మండిపడ్డారు. 18వ వార్డు కౌన్సిలర్ సుగుణాకర్ కొద్ది రోజుల క్రితం అర్ధరాత్రి 12 గంటల తరువాత మహిళా చైర్ పర్సన్ అయినా కడకంచి బాలమణిని ఉద్దేశించి దున్నపోతు మీద వాన పడినట్లు అంటు వ్యంగ్యంగా మెసెజ్‌లు పెట్టారన్నారు. ఈ విషయమై ఈ నెల 8న జరిగిన సర్వసభ్య సమావేశంలో క్షమాపణ కోరగా అలానే అంటానంటు మూర్ఖంగా మాట్లాడారని, బిఆర్ఎస్ కౌన్సిలర్ ఊడుగుల కిష్టయ్య చెప్పినా వినకుండా అగౌరవంగా మాట్లాడడమే కాకుండా సమావేశ నిర్వాహణకు అంతరాయం కల్పించారన్నారు. ఈ విషయమై సుగుణాకర్‌పై చర్యలు తీసుకోవాలని కోరగా 8వ కౌన్సిల్ సమావేశం వరకు సుగుణాకర్‌పై సస్పెన్షన్ వేటు వేయడం జరిగిందన్నారు. దీనిపై బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు తాళ్ల సురేష్‌రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇద్దరు మహిళా మాజీ చైర్ పర్సన్‌లు ఉండగా ఏం పీకుంటావో..పీక్కో అంటు అహంకారంతో మాట్లాడారన్నారు. బిసి మహిళలు అంటే రెడ్డిలకు ఎందుకు అంత అహంకారం అని ప్రశ్నించారు. . అభివృద్ధి విషయం అర్ధరాత్రియే గుర్తుకు వస్తుందా..తాగిన మైకంలో ఏం మెసెజ్‌లు పెట్టారో అర్ధం అవుతుందా..మీ ఇళ్లో వాళ్లను ఉద్దేశించి అలాంటి మెసెజ్‌లు పెడితే ఊరుకుంటారా అని ప్రశ్నించారు. జనగామ అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బిఆర్ఎస్‌కు దోచుకోవడం, దాచుకోవడం తప్ప మరేమి తెలియదన్నారు. చైర్ పర్సన్ జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో అనిత, మిద్దెపాక భాస్కర్, మాజీ కౌన్సిలర్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## అమర వీరులుకు ఘన నివాళి



ప్రజాపక్షం/గూడూరు; మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం కేంద్రంలో అటవీశాఖ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సందర్భంగా గూడూరు రేంజ్ అధికారి ప్రసాద్‌రావు ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా గూడూరు మండల కేంద్రంలో అటవీశాఖ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. అడవుల పరిరక్షణ పర్యావరణ సంరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీ అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈసందర్భంగా వారి సేవలను ఆదర్శంగా తీసుకొని అడవుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రేంజ్ అధికారి ప్రసాద్‌రావు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు చిన్నతనం నుంచే లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలి

ప్రజాపక్షం/తొర్రూరు : విద్యార్థులు చిన్నతనం నుంచి మంచి లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని చీకటాయపాలెం గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని ఎంపియుపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, షూస్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా వారికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొలుపుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పాఠశాల ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ న జీమా, స్వయం సహాయక బృందాల లీడర్లు, ఉపాధ్యాయులు శోభ, రాములు, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తిలక్ష్మణ్, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి గణపతుల పూజతో పర్యావరణాన్ని కాపాడుదాం

ప్రజాపక్షం/ నర్సంపేట : పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా మహేశ్వరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జెడ్పిహెచ్ఎస్)లో శుక్రవారం విద్యార్థులు ఉత్సాహంగా మట్టి గణపతులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు స్వరూప మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి), రసాయన రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల జలాశయాలు, వాతావరణం తీవ్రంగా కలుషితమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్యం పెరగడం వల్లే అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం, సకాలంలో వర్షాలు పడకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. రాబోయే వినాయక చవితి పండుగకు ప్రతి ఒక్కరూ హానికరమైన విగ్రహాలకు దూరంగా ఉంటూ, కేవలం మట్టి గణపతులనే పూజించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అర్జున్ సాగర్, వేణుబాబు, శ్రీలత, రాజేశ్వరి, రమేష్, రేఖ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆడెపు రవి రామ్‌తేజ

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: భారతీయ జనతా యువమోర్చా(బిజెవైఎం) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆడెపు రవి రామ్‌తేజ నియమితులయ్యారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన బిజెవైఎం జిల్లా కమిటీకి, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, బిజెవైఎం వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎర్రగొల్ల భరత్‌వీర్‌లకు వరి రామ్‌తేజ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ యువతను పార్టీ వైపుమరింతగాఆకర్షించేందుకుకృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## అన్న ప్రసాద వితరణ సేవాభావానికి ప్రతీక

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** అన్న ప్రసాద వితరణ సేవాభావానికి ప్రతీక అని కాకతీయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ మండువ నరసింహారావు అన్నారు. శుక్రవారం హనుమకొండలోని బాలసముద్రంలో శ్రీ భద్రకాళి వీరభద్ర సేవాసమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆకలితో ఉన్న పేద ప్రజలకు అన్న ప్రసాద వితరణ దాతృత్వానికి మారుపేరుగా నిలుస్తుందని, సుమారు 600 మందికి అన్న ప్రసాద వితరణ చేయడం మరువలేని అనుభూతిని ఇస్తుందని, ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పిన్నా శివకుమార్, లయన్ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, చోల్లేటి శ్రీధర్, గుణిశెట్టి విజయభాస్కర్, పాల్గొన్నారు.

## 12న అరసం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో సెప్టెంబర్ పదిహేడు సాయుధ పోరాట వార్షికోత్సవాల చారిత్రిక ఘట్టం సందర్భంగా ఈ నెల 12న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లష్కర్ బజార్, హనుమకొండలో ఉదయం 10:30 గంటలకు వివిధ కవులచే నా తెలంగాణ అనే అంశముపై కవి సమ్మేళనంచర్చ నిర్వహించబడునని అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు బూర బిక్షపతి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మార్క శంకర్ నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. .రవీందర్, సామాజిక వేత్త సిద్దోజు రామబ్రహ్మం, అరసం రాష్ట్ర నాయకులు పల్లేరు వీరస్వామి, నిధి బ్రహ్మచారి అథితులుగా హాజరవుతున్నారని వారు తెలిపారు.

## గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడుగా రాజయ్య

**ప్రజాపక్షం/కమలాపూర్:**గీత పారిశ్రామిక సహకార సంఘం కమలాపూర్ నూతన కార్యవర్గం ఎన్నిక హన్మకొండ ఎన్నికల అధికారి శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.



సంఘం అధ్యక్షులుగా పచ్చిమట్ల రాజయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా తోడేటి చిన్న సదానందం గౌడ్, కోశాధికారిగా రాములు గౌడ్, కార్యవర్గ సభ్యులుగా జక్కు ప్రభాకర్, పబ్బు కుమారస్వామి గౌడ్, లక్ష్మ ణ్ గౌడ్, పబ్బు ధర్మరాజు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల గౌడ కులస్థులు అభినందనలు తెలిపారు.

## అభివృద్ధి బాటలో బంజరపల్లి

**ప్రజాపక్షం/నెక్కొండ:**గ్రామాభివృద్ధిలో వేగం పెంచుతూ బంజరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పలు పనులు ముందుకు సాగుతున్నాయి.



ఒకవైపు విఓ భవన నిర్మాణ పనులు, మరోవైపు సిసి రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఆయా పనులను సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్ పరిశీలించారు. గ్రామ పాలకవర్గం, పెద్దలు, ప్రజల సహకారంతో బంజరపల్లిని మరింత అభివృద్ధి దిశగా చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగాం వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అరాచాకానికి ప్రజలే బుద్ధి చెబుతారు

**ప్రజాపక్షం /సంగారెడ్డి :** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు,వ్యవహరించన తీరును నిరసిస్తూ సంగారెడ్డి డిసీసీ అద్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల సంగారెడ్డి పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రామ్‌నగర్‌లోని జగ్గారెడ్డి నివాసం నుంచి పాతబస్టాండ్ లోని అంబేద్కర్ చౌరస్తా వరకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబెద్కర్ విగ్రహానికి నిర్మలా జగ్గారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ,ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు ఆరాచకం ,గుండాయిజానికి పాల్పడ్డారని ఆరోపించారు అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన ప్రజాప్రతినిదులు, అందుకు భిన్నంగా వ్యవహరించడం దారుణమన్నారు.




స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇలాంటి ఘటనలు ఎక్కడా జరగలేదని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు తమకు తామే నెట్టుకుని పోలీసులపై దాడి చేసే తిరిగి తామే బాదితులమన్నట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్ మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్ ,సిడిసి చైర్మన్ రామ్‌రెడ్డి ,నాయకులు జార్జ్ ,కిరణ్ గౌడ్, సంతోష్ , శ్రీకాంత్ ,రామ్‌చందర్ నాయక్, శ్రీకాంత్‌రెడ్డి సందీప్ రెడ్డి భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో జాగ్రత్తలు పాటించాలి

### డీఎస్పీ సంపత్ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో గణపతి ఉత్సవ కమిటీ నిర్వాహకులకు డిఎస్పి సంపత్ రావు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నవరాత్రులలో భాగంగా మండపాల వద్ద రాత్రివేళ కనీసం ముగ్గురు, నలుగురు 18 ఏళ్లు పైబడిన యువకులు తప్పనిసరిగా ఉండాలని, అఖండ దీపం, విద్యుత్ అలంకరణలు, క్లాత్ డెకరేషన్ల



విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మండపాల వద్ద ఇసుక, నీటిని అందుబాటులో ఉంచుకోవాలని, వీలైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం గణేష్ ఉత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సీఐ శ్రీనివాస్, ఎస్సైలు రవళి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి

**ప్రజాపక్షం /ఎల్కతుర్తి :** సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఎల్కతుర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్ అన్నారు.ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సహకార సంఘాల ఎన్నికల నిర్వహణపై డిమాండ్ చేశారు. సహకార సంఘాల ఎన్నికలను నిర్వహించకుండా ప్రభుత్వం నామినేషన్ పద్ధతిని అవలంబిస్తోందని ఆరోపించారు. తక్షణమే ఎన్నికలు నిర్వహించి రైతుల ఆమోదంతో పాలకవర్గాలను ఎన్నుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ సహకార సంఘాలు రైతుల వాటాదనంతో ఏర్పడినవని, రైతుల వ్యవసాయ అవసరాలకు ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ రుణాలు అందించేందుకు సంఘాలు పనిచేస్తున్నాయని తెలిపారు. సహకార సంఘాల్లో 13 మంది డైరెక్టర్లను రైతులు ఓట్ల ద్వారా ఎన్నుకుని, వారి



ఆధ్వర్యంలో ఐదేళ్లపాటు సంఘాలను నిర్వహిస్తారని వివరించారు.ఎల్కతుర్తి సహకార సంఘం గతంలో నష్టాల బాటలో ఉన్నప్పటికీ, 2020లో రైతుల ద్వారా ఎన్నికైన పాలకవర్గం 2025 వరకు సంఘాన్ని లాభాల బాటలోకి తీసుకువచ్చిందన్నారు. సంఘంలో సుమారు రూ.3 కోట్ల డిపాజిట్లు సమకూరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జూపాక జెడ్సన్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు యేల్తూరి స్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, మాజీ ఎంపీటీసీల ఫోరం గొల్లె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/నెక్కొండ:** ఆర్యవైశ్యుల ఐక్యతను చాటడంతో పాటు ఆత్మగౌరవాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ఈ నెల 13న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఆర్యవైశ్యయ ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు తాటిపల్లి శివకుమార్ పిలుపునిచ్చారు. సంఘటిత శక్తితోనే సామాజికంగా ఎదురయ్యే సమస్యలను సమర్థంగా పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులంతా విభేదాలకు ఏకతాటిపై నిలిచి, తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్‌లో జరిగే ఆత్మీయ సమ్మేళనం ఐక్యతకు వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. మండలంలోని ఆర్యవైశ్యులు కుటుంబ సమేతంగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి భూపతి వీరన్న, మండల ఆర్యవైశ్య సంఘం కోశాధికారి ఇమ్మడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ అధికారుల ప్రాణత్యాగం మరువలేనిది

### అటవీ శాఖ అధికారి లాయక్ హుస్సేన్

**ప్రజాపక్షం/మంగపేట :**
అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం మండల కేంద్రంలో శుక్రవారం మంగపేట మండల అటవీ శాఖ అధికారి ఎండి లాయక్ హుస్సేన్ అధ్యర్యంలో మౌనం పాటించి అటవీ అమరవీరులకు సంఘీభావం తెలిపి అటవీ శాఖ కార్యాలయం నుండి గంపొనీగూడెం మీదుగా కమలాపురం సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా లాయక్ హుస్సేన్ మీడియా తో మాట్లాడుతూ అడవుల రక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అటవీ శాఖ అధికారుల అమరవీరుల త్యాగాలు మరువకూడదు అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా అటవీ శాఖ అధికారులు అటవీని రక్షించాలి విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన



అటవీ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించాలి అటవీని రక్షించే బాధ్యత అందరిదీ అటవీ చెట్లు పచ్చగా ఉంటే వర్షాలు బాగా పడుతాయి మొక్కలు బాగా ఉంటేనే మానవునికి మనుగడ ప్రతి ఒక్కరు మొక్కను పెంచాలని అని లాయక్ హుస్సేన్ తెలిపారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అప్సరున్నిసా బేగం హనుమా సుజాత బీట్ బేస్ క్యాంపు అధికారులు పాల్గొన్నారు.

## ఐజెయు డివిజన్ సహాయ కార్యదర్శిగా పెరుమాండ్ల శ్రీనివాస్

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండల సూర్య రిపోర్టర్ పెరుమాండ్ల శ్రీనివాస్ ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్,పరకాల డివిజన్ జాయింట్ సెక్రటరీగా ఎనికైనా సందర్భంగా ఆత్మకూరు మండల జర్నలిస్ట్ పరపతి సంఘం సభ్యులు శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,ఐజెయూ జిల్లా కార్యవర్గ సభ్యులు, పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి ముదిగిరి ఓదెలు,ఆత్మకూరు జర్నలిస్ట్ పరపతి సంఘం,అధ్యక్షులు పొగాకుల అనిల్,ఉపాధ్యక్షులు సయ్యద్ వలి,జాయింట్ సెక్రటరీ కోల రాజేందర్,సలహాదారులు వంగేటి ప్రభాకర్,తోగరు కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.



## ఉన్మత్త భైరవ దేవాలయంలో మహా పాలాభిషేకం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ పద్మాక్షి రోడ్ మారుతి హిల్స్‌లో గల శ్రీ వారాహి సహిత ఉన్మత్త భైరవ దేవాలయంలో శుక్రవారం శ్రావణమాసం ముగింపు పొలాల అమావాస్య సందర్భంగా దేవాలయంలో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా మహా పాలాభిషేకం నిర్వహించారు.108 లీటర్ల ఆవుపాలతో పాలాభిషేకం అమ్మవారికి స్వామివారికి భక్తులు సమర్పించారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు వీరభద్రనాథ్ మాట్లాడుతూ ఈ అమావాస్య ఎంతో శక్తివంతమైనదని, వందేళ్లకు ఒకసారి వచ్చే ఈ కార్యక్రమంలో అమ్మవారికి , స్వామివారికి వైభవంగా అలంకరణ, మహా హారతి,అన్నదాన ప్రసాదం దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.



## గీర్మాజీపేట ప్రభారిగా అంబాల రాంగోపాల్

**ప్రజాపక్షం/నెక్కొండ:** భారతీయ జనతా పార్టీలో సుదీర్ఘకాలంగా క్రియాశీలకంగా పనిచేస్తున్న నెక్కొండ మండలానికి చెందిన సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసి అంబాల రాంబాబుకు పార్టీ కీలక బాధ్యతలు అప్పగించింది. వరంగల్ జిల్లా కేంద్రంలోని గీర్మాజీపేట ప్రభారి బాధ్యతలను ఆయనకు రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ నియమించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ బలోపేతానికి అంబాల రాంగోపాల్ అందించిన సేవలు, క్షేత్రస్థాయిలో ఆయనకున్న అనుభవం, సీనియారిటీని పరిగణలోకి తీసుకొని ఈ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొంటున్నారు. నూతన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని రాంగోపాల్ తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను వందకు వంద శాత నిబద్దతతో నిర్వర్తిస్తామని ప్రతికాముఖంగా పేర్కొన్నారు.



## ఉచితంగా కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల అందజేత

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రతిభ సంస్థ కార్యాలయంలో ఉచితంగా కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళా అభ్యర్థులందరికీ సర్టిఫికెట్ల జారీ కార్యక్రమం గిరగాని సుదర్శన్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపిఓ మధురిమ శుక్రవారం అందించారు. ఈసందర్భంగా మధురిమ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక పరంగా మానసిక ఎదుగుదలకు ఈ ఉచిత కుట్టు శిక్షణ బీద, ధనిక తేడా లేకుండా సేవలందించడం ప్రతిభ, ఎఫ్ఎంఎం సంస్థల ను అభినందించదగిన విషయమన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడంలో ముందంజలో ఎదగడానికి స్వచ్ఛంద సంస్థల కృషి ఎంతో ఉందన్నారు. మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ మాట్లాడుతూ ప్రభుత్వం కూడా మహిళలను సాధికారిక దిశలో తీసుకుపోవడానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నదని,జరిగిన సైబర్ క్రైమ్ నేరాలకు గురి అయిన వెంటనే మా టోల్ ఫ్రీ నెంబర్ 112, 1098, 1930 ఫోన్ చేసినచో తక్షణ చర్యలు తీసుకొని అందరికీ న్యాయం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, ప్రతిభ ఉపాధ్యక్షులు బోయిని వెంకటస్వామి, వెంకట్రాంనర్సయ్య, సాంబయ్య, మహిళలకు ఉచితంగా శిక్షణలు ఇచ్చిన గిరగాని శ్వేత, సంధ్య, మహిళలు పాల్గొన్నారు.

## ఝాన్సిరెడ్డికి కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** అమెరికా పర్యటన ముగించుకుని హైధరాబాద్ ముగించుకుని హైధరాబాద్ చేరుకున్న టిపిసిసి వైస్ చైర్మన్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డికి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మండల పార్టీ అధ్యక్షుడు అనిల్ కుమార్, పాండు, నాగరాజు, సురేష్, సందీప్, కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుష్పగుచ్చాలతో ఆమెకు స్వాగతం పలికారు. అమెరికా పర్యటనలో సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొన్నట్లు తెలిపారు.

## నివాళులు అర్పించిన సర్పంచ్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని చిన్నమడూరు గ్రామానికి చెందిన బెజగం ఐలయ్య మృతిచెందడం జరిగింది. దీంతో విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్, ఐలయ్య పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ మనోధైర్యం కల్పించారు.

## వ్యవసాయ మార్కెట్ గోదాంను పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని గ్రామ శివారులో గల ఆధునిక వ్యవసాయ మార్కెట్ గోదాంను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. గోదాంలో నిల్వ ఉంచే బియ్యం ఎక్కడి నుంచి సరఫరా అవుతుందని ఆరా తీశారు. అనుమతి లేని వ్య క్తులను ఎవరినీ కూడా లోపలికి అనుమతించొద్దని ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన...**

మండలంలోని దేవరుప్పుల గ్రామ పంచాయితిలో మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్దిదారులతో మాట్లాడి ఇప్పటి వరకు వచ్చిన బిల్లులు, నిర్మాణ వ్యయంపై వివరాలు తెలుసుకున్నారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి దోమలు, వ్యాధుల నివారనకు చర్యలు చేపట్టాలని గ్రామ పంచాయితి ఆదేశించారు.

## 18-55 ఏళ్ల బీసి మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ

**ప్రజాపక్షం /సంగారెడ్డి :** జిల్లాలోని బీసి మహిళల ఆర్థిక స్వావలంచనకు ప్రోత్సహం అందించేందుకు ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్ల పంఫి ణి



పథకం కింద ఉచిత కుట్టు మిషన్ల పంఫిణి కి అర్హులైన మహిలళలు సెప్టెంబర్ 15 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిలా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన మహిళలు http||t gobmms. cgg.gov .in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోనుటకు ఈ నెల 15 చివరి తేదీ అని తెలిపారు. దరఖాస్తుదారుల వయస్సు 18 నిండి 55 సంవత్సరాల లోపు ఉండాలని నిరుద్యోగ మహిళలు ,నిరుపేదలు, నిరాదారణకు గురైన వితంతు ఓంటరి వికాలంగులు, ట్రైనింగ్ సర్టిపికెట్ ఉన్నవారికి ప్రాదాన్యత ఉంటుందని తెలిపారు. పట్టన ప్రాంతవాసులు , సంబందిత ఈ నెల 15 లోగ దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

# సమాజంలో అత్యున్నతమైనది ఉపాధ్యాయ వృత్తి

### ఇంచార్జి డిఇఓ మందుల శ్రీరాములు



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** ప్రాథమిక పాఠశాల కంబాలపల్లి లో శుక్రవారం విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇంచార్జ్ జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీ మందుల శ్రీరాములు మాట్లాడుతూ ఉపాధ్యాయులను విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు సన్మానించడం ఉపాధ్యాయులకు గొప్ప వరమని ఇలాంటి అవకాశం కొందరికే దక్కుతుందని, భావించాలని అన్నారు. గ్రామంలో విద్యార్థిని విద్యార్థులకు చక్కని విద్యాభోదన చేస్తూ విద్యార్థులను సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తు వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులే ముందుకు వచ్చి ఉపాధ్యాయులను సన్మానించడం జరిగిందని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేస్తున్నారని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ సూచనల మేరకు విద్యాశాఖ బలోపేతం చేస్తూ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ గారి ఆదేశాల మేరకు అన్ని విద్యాసంస్థలలో ఇంగ్లీష్ ప్రావీణ్యత, ప్రతి సబ్జెక్టుపై పట్టు వచ్చే విధంగా ప్రత్యేక తరగతులు, నిర్వహిస్తూ, పక్క డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, పెద్ద మాముల నాగరాజు, విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సాధన హైస్కూల్‌లో మట్టి గణపతి పంపిణీ



**ప్రజాపక్షం/ములుగు:** ములుగు జిల్లా కేంద్రంలోని సాధన హైస్కూల్ నందు తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు , ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ములుగు జిల్లా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ములుగు జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి అరుణాదేవి, మున్సిపల్ శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ ఉదయ్ కిరణ్‌లు హాజరై విద్యార్థులకు మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొల్యూషన్ బోర్డు అధికారి అరుణాదేవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన గణపతుల వలన జల కాలుష్యం తీవ్రంగా పెరుగుతుందన్నారు. చెరువులు, కుంటల్లో కెమికల్ రంగులు కలపడం వలన నీటి జీవులు మరణిస్తున్నాయి. అందుకే ప్రతి ఒక్కరూ మట్టి గణపతినే పూజించాలని, మట్టి గణపతి నీటిలో సులభంగా కరిగిపోయి పర్యావరణాన్ని కాపాడుతోందన్నారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి అరుణాదేవి, మున్సిపల్ శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ ఉదయ్ కిరణ్, రెడ్‌క్రాస్ జిల్లా కార్యదర్శి చుంచు రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# అడవి పంది వేట.. ముగ్గురిపై కేసు



**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మట్టెవాడ గ్రామ సమీపంలో అడవి పందిని వేటాడి మాంసాన్ని తరలిస్తున్న ఘటనపై అటవీశాఖ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈనెల 5న అటవీశాఖ పెట్రోలింగ్ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా బయ్యారం మండలం కూరబాద్ జప్రబాద్ తండాలకు చెందిన గౌరిశంకర్ అడవి పంది పడేసి పరారైనట్లు ఎఫ్‌ఆర్‌ఓ ప్రసాద్‌రావు తెలిపారు. అలాగే మట్టెవాడ గ్రామానికి చెందిన గుండబోయిన హరీష్ బానోత్ సురేష్ వద్ద కూడా అడవి పంది మాంసం లభించడంతో ఈనెల 9న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈసందర్భంగా రేజర్ ఆఫిసర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ అడవి జంతువులను వేటాడినా వాటి మాంసాన్ని తరలించినా కఠన చర్యలు తప్పవని ఎఫ్‌ఆర్‌ఓ ప్రసాద్‌రావు హెచ్చరించారు.వన్యప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. నిందితులను పట్టుకోవడంలో శిక్షణ ఆఫిసర్‌తో పాటు బీట్ ఆఫిసర్లు అటవీ సిబ్బంది పాల్గోన్నారు

# పోరాట వారోత్సలవాలు ఘనంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం / జనగామ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఘనంగా నిర్వయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పిలుపు నిచ్చారు. జనగామ పట్టణంతోపాటు జిల్లాలో ఇంతకు ముందే కేటాయించిన ఇళ్లకు మళ్లీ డ్రా తీయడం సరియైంది కాదన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిని కలిసి వివరిస్తామన్నారు. శుక్రవారం జాన్‌వెస్లీ జనగామలో పర్యటించారు. జనగామ మండలంలోని మరిగడి గ్రామంలో నిర్వయించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం జనగామ పట్టణంలోని డబుల్ బెడ్‌రూం, ఇందిరమ్మ ఇళ్లన పరిశీలించి విలేకర్లతో మాట్లాడారు. బచ్చన్నపేట మండలంలోని పేదలు గుడిసెలు వేసుకున్న ప్రాంతాన్ని సందర్శించారు. ఆనాటి స్ఫూర్తితో ఈ నెల 10వ తేదీ నుండి 17 వరకు గ్రామ గ్రామాన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జరపనున్నామన్నారు. వారోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి ఆహల్య, రమేష్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, బూడిద గోపి, బొట్ల శేఖర్, అజారుద్దీన్, ఉపేందర్, 3వ వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మూడో విడత ఇందిరమ్మ ఇళ్ల స్థలాలను పరిశీలించిన జాన్‌వెస్లీ

**ప్రజాపక్షం / జనగామ:** జనగామ పట్టణంలో 201213 సంవత్సరంలో ఇళ్లు లేని పేదలను గుర్తించి 1144 మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇవ్వగా మౌళిక వసతులు, గృహ రుణాలు ఇవ్వకపోవడంతో ఇళ్లు కట్టుకోలేక పోయిన ఇళ్లు స్థలాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పరిశీలించారు. వారికి వెంటనే ఇళ్లు మంజూరు చేయాలని, ఇచ్చిన స్థలాల్లో ఇవ్వాలని డిమాండ్ చేశారు. 72 మంది పేదలకు ఇచ్చిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లను సైతం ఇంతకు ముందు కేటాయించిన వారికే ఇవ్వాలన్నారు. జిల్లా కలెక్టర్ మళ్లీ కొత్తగా డ్రా తీస్తూ ఇతరులకు కేటాయించడం సరియైంది కాదన్నారు. సందర్శించిన వారిలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి ఆహల్య, బొట్ల శేఖర్, రాపర్తి రాజు, ఉపాధ్యక్షురాలు ఎండి గౌసియా పాల్గొన్నారు.



## అసెంబ్లీ ముట్టడికి వెళ్లే ఆశ వర్కర్ల అరెస్టు

**ప్రజాపక్షం/ కమలాపూర్:** ఆశ వర్కర్లు వారి యొక్క వేతనాలను పెంచాలని హైదరాబాద్ లో జరిగే



అసెంబ్లీ సమావేశాలలో తమ సమస్యలు పరిష్కరించాలని ఆశ వర్కర్ల పిలుపు మేరకు కమలాపూర్ మండలంలోని కన్నూరు, గుండేడు, శనిగరం, భీంపల్లి, కమలా పూర్, ఉప్పల్ గ్రామాల నుంచి హైదరాబాద్‌కు తరలివెళ్ళే ఆశ వర్కర్లను కమలాపూర్ పోలీసులు అరెస్టు చేసి సాయంత్రం విడు దల చేసినట్లు కమలాపూర్ సిఐ నవీన్ తెలిపారు. ఎలాంటి అవా ంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



**ప్రజాపక్షం /కొండాపూర్ :** గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు ,నిబందనలు తప్పని సరిగా పాటించాలని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మండపాల నిర్వాహకులు భక్తులు, పోలీసులకు సహకరిస్తూ ఉత్సవాలను సంతోషకరమైన వాతావరణలో నిర్వహించుకోవాలని తెలిపారు.

## విద్యుత్ కొరతతో అవస్థ పడుతున్న రైతులు



**ప్రజాపక్షం /హత్నూర :**హత్నూర మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ సీజన్‌లో పంటలకు సాగునీరు అందించేందుకు విద్యుత్ పై ఆదారపడుతున్న రైతులకు కరెంటు సరపరాలో అంతరాయాలు తలనొప్పిగా మారాయి. విద్యుత్ కోతల కారణంగా బోర్ల వద్ద మోటార్లు సక్రమంగా పనిచేయక పంటలకు అవసరమైన సమయంలో నీరు అందించలేక పోతున్నామని చెబుతున్నారు. ప్రస్తుతం పంటలకు నీరు అందించాల్సినపడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వ్యవసాయానికి అవసరమైన మేరకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

## ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు

**ప్రజాపక్షం /పటాన్‌చెరు :** జేపి కాలనీ డివిజన్లలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని పటాన్‌చెరు



శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు డివిజన పరిధిలోని శాంతినగర్‌లో కాలనీలో రూ19 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న వర్షపు నీటి పారుదల కాలువల నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాకాలంలో కాలనీల్లో నీరు నిలిచపోకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చోట్ల డ్రైనేజ్ ,వర్షపు నీటి కాలువల నిర్మాణానికి ప్రాదాన్యత ఇస్తున్నానమని తెలిపారు. శాంతి నగర్ కాలనీ ప్రజల దీర్ఘకాలిక అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని రూ. 19 లక్షల నిధులతో ఈ పనులను చేపడుతున్నట్లు చెప్పారు. పటాన్చెరు జేపి కాలనీ డివిజన్లలో ఇప్పటికి పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని రోడ్లు డ్రైనేజ్ తాగునీరు, వీది దీపాలు, తదితర మౌళిక వసతులను దశలవారీగా మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పని సరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ మెట్టు కుమార్, కాలనీ అద్యక్షులు అంజిరెడ్డి ఈఈ సురేష్ డీఈ కృష్ణవేణి ఏఈ లావణ్య కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిదులు పాల్గొన్నారు.

## బంజారా నాయకులు ముందస్తు అరెస్ట్



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** హైదరాబాద్ నగరంలో నడిబొడ్డున సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ర్యాలీ కార్యక్రమానికి వెళ్తున్న బంజారా నాయకులు శుక్రవారం అల్లాదుర్గం పోలీసులు ముందస్తు చేశారు. బంజారా సేవాలాల్ సంఘం నాయకులు మాట్లాడుతూ ఇలాంటి అరెస్టులతో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థికసాయం




**ప్రజాపక్షం/శివ్వంపేట :** గత కొన్ని రోజుల కక్రితం రోడు ప్రమాదంలో మృతిచెందిన శివ్వంపేట కానిస్టేబుల్ మహిపాల్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా శుక్రవారం పోలీసు కానిస్టేబుల్ కుటుంబానికి వారి బ్యాచ్‌మెట్స్, ఇతర అధిఆరులు సేకరించిన 3,21,000, అదేవిధంగా శివ్వంపేట పోలీస్‌స్టేషన్ తరుపున రూ. 1,00,000 మొత్తం రూ. 4,21,000 నగదును వారి కుటుంబీకులకు ఎస్పీ శ్రీనివాసరావు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్‌గౌడ్, సీఐ వెంటరాజాగౌడ్, ఎస్ఐ మధుకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పాపన్నపేట లో ఎస్.జి.ఎఫ్ క్రీడలు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేట లో ఈనెల 15 నుండి ఎస్ జిఎఫ్ క్రీడలు నిర్వహించనున్నట్లు పాపన్నపేట తాసిల్దార్ సతీష్, ఎంపీడీవో విష్ణువర్ధన్, యంఈఓ ప్రతాప్ రెడ్డి లు ఒక సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. ఈ క్రీడలు 15 నుండి 17 వరకు నిర్వహించినట్లు వారు తెలిపారు. అండర్ 14 అండర్ 17 విభాగాలలో వీటిని నిర్వహిస్తామన్నారు. మిగతా వివరాలకు 9010735121, 8985536704, నెంబర్లను సంప్రదించాల్సిందిగా వారు సూచించారు.

## పోషకాహారంతో ఆరోగ్యవంతమైన బాల్యం

**ప్రజాపక్షం/చేర్యాల:** చిన్నారులకు బాల్యంలో ఆరోగ్యవంతమైన జీవితం పోషకాహారంతోనే సాధ్యమని, అది ప్రభుత్వం అందించే అంగన్‌వాడి కేంద్రాలలో పుష్కలంగా లభిస్తున్నాయని అంగన్‌వాడీ టీచర్ ఉమారాణి అన్నారు. చేర్యాల మండలం ఆకునూర్ గ్రామంలోని అంగన్‌వాడి సెంటర్‌లో శుక్రవారం పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పి సత్యలక్ష్మి, వీవో అధ్యక్షురాలు సులోచన, పాఠశాల ఉపాధ్యాయురాలు సరోజిని, రజిత, ఆయా సువర్ణలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, ''తల్లి పిల్లలకు ఆరోగ్య నిలయాలు అంగన్‌వాడీ కేంద్రాలు'' అని, ప్రభుత్వాలు అంగన్‌వాడి చిన్నారుల వారి జన్మనిస్తున్న, ఇచ్చిన తల్లుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడూ అవగహాణ కల్పిస్తున్నట్లు తెలిపారు.

## కరెంటు కోతలపై రైతుల ధర్నా రాస్తారోకో



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల పరిధిలోని వెంకట్రావుపేట గేటు వద్ద శుక్రవారం జాతీయ ప్రధాన రహదారిపై కరెంటు కోతలను నిరసిస్తూ రైతులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. రైతులకు మద్దతుగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా నాయకులు, కార్యకర్తలు, రైతులు చేరుకొని రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులను ఎదుర్కొన్నారు ఘటన స్థలానికి నర్సాపూర్ సిఐ రంగాకృష్ణ ,కౌడిపల్లి నర్సాపూర్ ఎస్సైలు అమరేందర్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు సిబ్బందితో చేరుకొని రైతులను బీఆర్ఎస్ నాయకులను సముదాయించారు. సమస్య పరిష్కారమయ్యే వరకు విరమించే ప్రసక్తి లేదని రైతులు నాయకులు మొండిగా కూర్చున్నారు. దీంతో పోలీసులతో వాగ్వివాదం జరిగింది. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామ గౌడ్ మాట్లాడుతూ, అమలు కాని హామీలు ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిన కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో రైతులను రోడ్డుపైకి తెచ్చిందని దుయ్యబట్టారు. కెసిఆర్ పైన కక్షతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు కేసీఆర్ హయంలో రైతును రాజుగా చేయాలనే ఉద్దేశంతో రైతుబంధు, రైతు భీమా ఉచిత కరెంటు అందుబాటులో ఎరువులు ఎన్నో పథకాలతో రైతు పక్షపాతిగా బీఆర్ఎస్ పాలన కొనసాగిస్తే నేడు రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.

## తక్కువ నీటితో పండే పంటలను వేసుకోవాలి



**ప్రజాపక్షం/కొండపాక :** హెచ్ టి పత్తి విత్తనాలతో ప్రతికూల ప్రభావాలు ఉంటాయని తోర్నాల శాస్త్రవేత్త డాక్టర్ పల్లవి తెలిపారు. శుక్రవారం కొండపాక మండలం రవీంద్ర నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. హెర్బిసైడ్ టాలరెంట్ పత్తి విత్తనాలను ఎక్కువగా వాడితే ఆరోగ్య సమస్యలపై ప్రభావం చూపుతుందన్నారు. కొన్ని పరిశోధన వల్ల ప్రమాదం ఉండవచ్చని తేలిందన్నారు. వీటివ ల్ల పర్యావరణ ప్రభావం నేల నీరు కాలుష్యం అయ్యే ప్రమాదం ఉంటుందన్నారు. అలాగే మొక్కలు, జీవులపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ఈ విత్తనాలను అధికంగా అనుమతి లేకుండా వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఖరీఫ్ పంటల సాగు జూన్ జూలై నెలలో నాటడం మంచిదన్నారు. ఎరువులను మోతాదుగా వాడు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ బాబు నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి శివరామకృష్ణ, సర్పంచ్ కోడెల కవిత, వ్యవసాయ విస్తరణ అధికారులు అధికారులు రమ్యశ్రీ, సుస్మిత, మౌనిక, సాత్విక, ఉప సర్పంచ్ కిరణ్ రైతులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై ఒగ్గుకళాకారులతో అవగాహన

**ప్రజాపక్షం/రామాయంపేట:** బాల్య వివాహాలను అరికట్టి బాలికలకు సురక్షితమైన భవిష్యత్‌ను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పిలుపునిచ్చారు.



గురువారం రాత్రి మండలంలోని తొనిగండ్ల గ్రామంలో సర్పంచు మల్లన్నగారి శివకుమారి నాగులు అద్వర్యంలో ఒగ్గు కళాకారులతో బాల్య వివాహాల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, బాలికల సంరక్షణ, విద్యా హక్కులపై కళాకారులు పాటల రూపంలో వివరించారు. బాల్య వివాహాలు చేయడం వల్ల ఆరోగ్యం, భద్రత, భవిష్యత్‌పై తీవ్ర ప్రబావం చూపుతాయన్నారు. బాలికలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించాల్సిన భాద్యత కుటుంబంతో పాటు సమాజంపై కూడా ఉందని అధికారులు తెలిపారు. బాలికను విద్యావంతులను చేయడం ద్వారా మాత్రమే వారు తమ హక్కులను తెలుసుకొని ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగుతారన్నారు. అత్యవసర సమయాల్లో 112 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారి నాగరాజుతో పాటు సంతోష్ తదితరులు ఉన్నారు.

## కుష్టు వ్యాధి నివారణకు సమష్టిగా కృషి



**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** కుష్టు వ్యాధి నివారణ,నియంత్రణ చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర కుష్టు వ్యాధి నివారణ బృందం సూచించింది. ఈ మేరకు రాష్ట్ర కుష్టు వ్యాధి నివారణ బృందం సభ్యులు శుక్రవారం మనోహరాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి వైద్య సేవలు, కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంపత్, డాక్టర్ వెంకటేశ్వర్ చారి, శ్రీనివాస్, డీఎంఎంఓ సంతోష్ కుమార్ తదితరులు ఆరోగ్య కేంద్రంలోని సిబ్బందితో సమావేశమై కుష్టు వ్యాధి నివారణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. వ్యాధి లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి, బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించాల్సిన అవసరాన్ని వారు వివరించారు.అలాగే కుష్టు వ్యాధిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

## భూనిర్వాసితుల కన్నీళ్లు తుడిచే పాలకులు కరువు




**ప్రజాపక్షం/గజ్వేల్ :** మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల కన్నీళ్లు పాలకులు పట్టించుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తల యాదగిరి ముదిరాజ్ విమర్శించారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టపూర్ వద్ద టిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించినప్పటికీ సబ్బండ వర్గాలకు న్యాయం జరగలేదని, అలాగే మల్లన్న సాగర్ భూనిర్వాసితుల త్యాగాల ఫలితంగానే రాష్ట్ర ప్రజలకు తాగునీరు అందుతోందని అన్నారు. భూ సేకరణ సమయంలో అరచేతుల్లో వైకుంఠం చూపిన నేతలు పత్తా లేకుండా పోగా, కన్నీళ్లు తుడిచే నాథుడే లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం హామీలు ఇచ్చి పబ్బం గడుపుకుంటూ ఉందని ఘాటుగా విమర్శించారు. కన్నతల్లిలాంటి పుట్టిన ఊరును, సొంత భూములను వదిలి దిక్కుతోచని స్థితిలో అనాథలుగా జీవిస్తున్నామని భూనిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు గుర్తు చేశారు.

## మండల పరిషత్తులో సర్వసభ్య సమావేశం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో రాజు రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ అధికారి దేవకుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏల్‌నినో ప్రభావం వల్ల రాబోయే మూడు నెలల్లో త్రాగునీరుకు అనేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని నీటిని వృధా చేయకుండా సమృద్ధిగా వాడుకోవాలని తెలిపారు. గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద రైతులు ఫారం పండ్లను ఏర్పాటు చేసుకొని నీటి సమృద్ధిని సమకూర్చుకొని పంటలకు అనుగుణంగా వాడుకోవాలని తెలిపారు.

## శివ్వంపేటలో కాంగ్రెస్ నిరసన



**ప్రజాపక్షం/శివ్వంపేట :** ఈ నెల 12న ఉదయం 10గంటలకు రాజన్న ఫౌండేషన్ ద్వారా గర్భిణీ స్త్రీలకు ఉచిత న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమానికి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి రానున్నట్టు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత పులిమామిడి నవీన్‌గుప్తా శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ఉచిత న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం అనంతరం బీఆర్ఎస్ విధానాలకు ఆ పార్టీ నాయకులు ఎస్సీ, ఎస్టీల పట్ల వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా శనివారం నిరసన చేపట్టడం జరుగుతుందని నవీన్‌గుప్తా తెలిపారు.

## నవ సమాజ నిర్మాతలు టీచర్లు



**ప్రజాపక్షం/పాపన్నపేట :** టీచర్లు నవ సమాజ నిర్మాతలని పాపన్నపేట తహాశీల్దార్ సతీష్ కుమార్ అన్నారు. పాపన్నపేట మండలం కొత్తపల్లిలో జరిగినఉపాధ్యాయదినోత్సవ కార్యక్రమంలో 25 మంది ఉత్తమఉపాధ్యాయులకు, 7 మంది రిటైర్ కాబోయే టీచర్లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో, ఎంపీడీవో విష్ణువర్ధన్, ఎంఈఓప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నెముక లాంటి వారు టీచర్లని అన్నారు. దేశం గర్వపడే విద్యార్థులను తయారు చేయాల్సిన బాధ్యత టీచర్లదే అన్నారు.

## ''రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కమలాకర్''



**ప్రజాపక్షం/మద్దూరు/-ధూల్మిట్ట :** తెలంగాణ రాష్ట్ర పంచాయితీ సర్పంచ్‌లు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ధూల్మిట్ట మండలం జాలపల్లి గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్ ఎన్నికైనారు. ఈ మేరకు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సాధాని భూమన్న యాదవ్, అధ్యక్షులు కాయితి ఆశాదీప్ రెడ్డి కమలాకర్ యాదవ్‌కు ఎన్నిక నియామక ప్రత్రాన్ని అందజేశారు. సర్పంచ్‌ల సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు సంఘం బలోపేతానికికృషి చేయాలని వారు సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా తెలంగాణ రాష్ట్ర పంచాయితీ సర్పంచ్‌లు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్ మాట్లాడుతూ, సర్పంచ్‌ల సంక్షమం, హక్కుల పరిరక్షణతో పాటుగా, సంఘ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, సంఘం నియమ నిబంధనలకు లోబడి క్రమశిక్షనతో బాధ్యతలను నిర్వర్తిస్తానని కమలాకర్ తెలిపారు.

## సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రం రాహుకాల పూజ

**ప్రజాపక్షం/కొండపాక :** సిద్ధిపేట జిల్లా కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున క్షేత్రంలో శుక్రవారం రాహుకాల పూజ అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథ శర్మ పర్యవేక్షణలో నవగ్రహ, దిక్పాలక పూజ, అష్టనాగ పూజ నిర్వహించారు. అనంతరం సుబ్రహ్మణ్యస్వామికి విశేష పంచామృత ఫలరస అభిషేకం జరిగింది. భక్తుల జయధ్వానాల మధ్య పల్లకీ సేవ నయనాందకరంగా జరిగింది. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

# సాఫ్ట్‌బాల్ పోటీలకు క్రాంతి హైస్కూల్ విద్యార్థుల ఎంపిక...




**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్‌:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని క్రాంతి హైస్కూల్‌కు చెందిన పి రేవన్ నిర్దేశ్ రెడ్డి,లింగంపేట శశాంక్,నాగోల్ సాత్విక్‌లు తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యారని క్రాంతి హైస్కూల్ కరస్పాండెంట్ పి భగవాన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాయి పోటీలు సెప్టెంబర్ 11 నుండి 13 వరకు మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని తిలక్ స్టేడియంలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా క్రాంతి హైస్కూల్ కరస్పాండెంట్ పి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ మా పాఠశాల ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని,వారికి నా అభినందనలు, మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు మిట్టపల్లి విద్యార్థి ఎంపిక...

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్‌:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోటిలింగాల ధ్యానమందిరంలో జరిగిన జిల్లా స్థాయి యోగాపోటీలలో సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థి పి రాంచరణ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 11,12వ తేదీలలో కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో పాల్గొంటాడని పిడి రజిని తెలిపారు. మిట్టపల్లి పాఠశాల విద్యార్థి రాంచరణ్‌ను, గ్రామ సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు అభినందించారు.

# సప్తహ భజన సమాప్తం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మండల కేంద్రంలో గల శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో శ్రావణ మాసం పురస్కరించుకొని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి భజన మండలి ఆధ్వర్యంలో ఏడు రోజుల సప్త కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాత్రింబవళ్లు స్వామివారి సన్నిధిలో పూజలు అభిషేకాలు భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ శుక్రవారం అఖండ పూజ అభిషేకం నిర్వహించి మధ్యాహ్నం గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైభవోపేతంగా సప్త భజన సమాప్తం చేశారు.

# మండల పరిషత్‌లో సర్వసభ్య సమావేశం

**ప్రజాపక్షం/నిజాంపేట:** నిజాంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడివో రాజిరెడ్డి అద్వర్యంలో శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈసమావేశానికి ముఖ్య అథితిగా హాజరైన మండల స్పెషల్ అధికారి దేవకుమార్ మాట్లాడుతూ మండలంలో ఎల్‌నినో ప్రభావం వల్ల రాబోయె మూడు నెలల్లో త్రాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యో అవకాశం ఉందని నీటిని వృదా చేయకుండా సమృద్ధిగా కాపాడుకోవాలని సూచించారు.

# నీళ్లు లేక అన్నదాతల ఆకలి కేకలు



**ప్రజాపక్షం/కొండపాక :** రైతులకు 20 గంటలకరెంటు ఇస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కరెంటు సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైంది అని కుకునూరు పల్లి లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ దేవి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు వేసిన పంటలకు కరెంటు రాక అరిగోస పడుతున్నా పట్టించుకోని ప్రభుత్వం డైవర్ట్ పాలిటిక్స్ తో కాలం వెళ్లదీయడం తప్ప రైతులకు ఒరగబెట్టిందేమీ లేదు అసెంబ్లీలో రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ఆర్ గ్యారంటీలు 420 హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వాన్ని నిలదీసి ఎండగడతారని తెలిసి భయంతో బిఆర్ఎస్ శాసన సభ్యులను సెషన్ మొత్తం సస్పెండ్ చేసిన చరిత్ర మీది రైతుల విషయాన్ని అసెంబ్లీలో మాట్లాడకుండా చేసిన చరిత్ర రేవంత్ రెడ్డిది కెసిఆర్ హయాంలో రైతులకు పండగ లాగా ఉండేది. రేవంత్ రెడ్డి ఆయాయంలో వ్యవసాయ రంగం దండగ లా తయారయింది. గత కెసిఆర్ ప్రభుత్వం లో వ్యవసాయ రంగానికి 24 గంటల సరిపడే కరెంటు అందించిన చరిత్ర కెసిఆర్ గారిది రైతులకు రైతుబంధు రైతు బీమా గ్రామాలలో వడ్ల కొనుగోలు సెంటర్ లు ఏర్పాటు చేసి మద్దతు ధరతో కొనుగోలు చేసిన చరిత్ర కెసిఆర్‌ది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కరెంటు సరిపడా ఇవ్వక రైతు బంధు ఇవ్వక, రైతు బీమా ఇవ్వక, సన్న వడ్లకు 500 బోనస్ ఇవ్వక, తప్పించుకుంటున్న రేవంత్ రెడ్డి కరెంటు సరఫర లేక అల్లాడుతున్న రైతులు తక్షణమే వ్యవసాయ రంగానికి నాణ్యమైన 18 గంటల కరెంటు ఇవ్వకపోతే రైతులతో కలిసి అన్ని సబ్‌స్టేషన్లను ముట్టడించి రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం సందర్శించిన ఏఈఓ నందిని



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** అల్లాదుర్గం మండల కేంద్రంలో గల అతిపురాంతనమైన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయం శిథిలావస్థలో ఉందని గమనించిన గడి పెద్దాపూర్ వాస్తవ్యులు మాజీ మార్కెట్ చైర్మన్ గంగ జోగినాథ్ గత నెల 18 నాడు తిరుమల తిరుపతి దేవస్థానం జేఈవో డాక్టర్ శరత్ ను కలిసి ఆలయ అభివృద్ధి సహకరించాలని లిఖితపూర్వకంగా విన్నవించారు. సానుకూలంగా స్పందించిన జేఈవో శరత్ టీటీడీ అధికారి ఏఈఓ శ్రీమతి నందిని నీ అల్లాదుర్గం వెంకటేశ్వర దేవాలయాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులు తెలుసుకోవాలని ఆదేశించినట్లు జోగినాథ్ తెలిపారు. గురువారం టిటిడి అధికారులు ఏఈఓ శ్రీమతి నందిని ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆలయ ప్రాంగణం మొత్తం పరిశీలించి అభివృద్ధి కొరకు పై అధికారులకు ఇక్కడి నివేదిక అందజేసి ఆలయ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్ టిటిడి అధికారులకు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## "విద్యార్థుల విజయాలే ఉపాధ్యాయులకు నిజమైన గుర్తింపు"



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట:** అన్నదానం ఆకలి తీరిస్తే, అక్షర జ్ఞానం అజ్ఞానాన్ని తొలలగిస్తుంది. విద్యార్థులలోని అజ్ఞాన చీకట్లను తొలిచి జ్ఞాన దీపం గురువు అని, ఇలా సమాజంలో మన జన్మనిచ్చిన తల్లితండ్రుల తరువాతి స్థానంలో మహోనతంగా గురువులను కీర్తిస్తాం అని ధూల్మిట్ట ఎంఈవో అనుములు కర్ణాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ గునుకుల లీలా జగన్‌మోహన్ రెడ్డిలు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా ధూల్మిట్ట మండలంలోని అన్నిపాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ధూల్మిట్ట మండల విద్యా వనరుల కేంద్రంలో 13 మంది ఉత్తమ ఉపాధ్యాయులను, ఎంఈవో అనుములు కర్ణాకర్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో అనుములు కర్ణాకర్‌రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల అభ్యునతికి కృషి చేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయులేనని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు సాధించే విజయాలే ఉపాధ్యాయులకు నిజమైన ఆత్మసంతృప్తిని, గుర్తింపునిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మాదర్శ కమిటీ చైర్మన్ నాచగోని పావనిలక్ష్మి, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గోన్నారు.

## విజిలెన్స్ దాడులు ఆపి.. చర్చలకు పిలవండి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** రైస్ మిల్లుల్లో విజిలెన్స్ దాడులు ఆపి, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు రైస్ మిల్లర్ల ను చర్చలకు పిలువాలని సిద్దిపేట జిల్లా రూరల్ బాయిల్డ్ రైస్ మిల్ అసోషియేషన్ అధ్యక్షుడు చింత రాజు డిమాండ్ చేశారు. సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఛత్తీష్ గడ్ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రభుత్వం, రబీ సీజన్ లో ప్రైవేట్ ఏజెన్సీలు కొనుగోలు చేస్తారన్నారు. ఆ మాదిరి తెలంగాణలో ఏక్ పసల్ పాలసీ అమలు చేయాలన్నారు. దిగుమతి చేసుకున్న ధాన్యంలో 20 శాతం మేర తరుగు సహజం అన్నారు. మిల్లుల్లో తక్కువ ఉన్న ధాన్యం సైతం ప్రభుత్వానికి అప్పగించడానికి సిద్దంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. అదే విధంగా 3 నెలలు సమయం ఇస్తే సిఎంఆర్ మొత్తం అప్పగిస్తామని స్పష్టం చేశారు. లేని పక్షంలో మిల్లుల్లో ఉన్న ధాన్యం తీసుకెళ్లాలన్నారు. ధాన్యం అమ్ముకొని అక్రమాలకు పాల్పడిన మిల్లర్ల పై ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటే రైస్ మిల్లర్స్ అసోషియేషన్ పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాలసీలకు మిల్లర్లు వ్యతిరేకం కాదన్నారు.

## విద్యుత్ కోతలపై అధికారులను నీలదీత




**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** విద్యుత్ కోతలపై మండల సమావేశంలో ప్రజాప్రతినిధులు అధికారులను నీలదీశారు. నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫర చేసి పంటలను కాపాడాలని డిమాండ్ జేశారు. శుక్రవారం ఎంపిడిఒ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సమీక్ష సమావేశంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయంపై ట్రాన్స్‌కో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరాలో కోతలు విధిస్తున్నారని అన్నారు. తీవ్ర వర్షాభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో విద్యుత్ కోతలతో వేసిన పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు 7 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్నారని వారు ఆరోపించారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసి పంటలను కాపాడాలని కోరారు. అలాగే గ్రామాలలో ఆయా శాఖల ఆధ్వర్యంలో అర్థంతరంగా నిలిచిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి సుదర్శన్‌రెడ్డికి వివరించారు.

# పేటలో ముదిరాజుల ముందస్తు అరెస్ట్



**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట:** ముదిరాజ్ కులాన్ని బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చాలని, చేప పిల్లల పంపిణీలో అవకతవకలు అరికట్టాలని, ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు విషయంలో న్యాయం చేయాలని, నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమానికి బయలుదేరిన ముదిరాజ్ నాయకులను పెద్ద శంకరంపేట పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.

# ఆటల్లో నస్కల్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్ష/నిజాంపేట్ :** నిజాంపేట మండల స్థాయిలో నిర్వహించిన ఆటల్లో నిజాంపేట మండలం నస్కల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. మండల స్థాయిలో నిర్వహించిన క్రీడలలో విజయం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యం రెడ్డి తెలిపారు. కబడ్డీ అండర్ 14 విభాగంలో బాలికల జట్టు ప్రథమ బహుమతి, కబడ్డీ అండర్ 17 విభాగంలో బాలికల జట్టు ద్వితీయ బహుమతి, ఖో ఖో అండర్ 17 విభాగంలో బాలికల జట్టు ద్వితీయ బహుమతి సాధించారన్నారు. క్రీడల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలన్నారు. విజయం సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

# భావితరాల భవిష్యత్ నిర్ణయించేది ఉపాధ్యాయులే...



**ప్రజాపక్షం/రామాయంపేట:** భావితరాల భవిష్యత్‌ను నిర్ణయించేది తరగతి గదిలో ఉపాధ్యాయులేనని కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌన్సిలర్ గజవాడ నాగరాజు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను శుక్రవారం సన్మానించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ నవీన్, మండల విద్యాదికారి ఐత శ్రీనివాస్, మండల పరిదిలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలలో వినాయక చవితి, హిందీ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్, విష్ణు ఉన్నత పాఠశాలలో శుక్రవారం వినాయక చవితి, హిందీ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రముఖ హిందీ కవి తులసీ దాస్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 1949 సెప్టెంబర్ 14న దేవనాగరి లిపిలోని హిందీ భాషను భారత రాజ్యాంగ పరిషత్ అధికార భాషగా గుర్తించిన సందర్భంగా ప్రతి ఏటా సెప్టెంబర్ 14న హిందీ దినోత్సవం జరుపుకుంటున్నట్లు ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.నాగజ్యోతి, హిందీ ఉపాధ్యాయులు హిందీ భాష ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల్లో హిందీపై ఆసక్తి పెంపొందించేందుకు వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

# పెన్షన్ దరఖాస్తుల వెరిఫికేషన్



**ప్రజాపక్షం/ రేగోడుః** చేయూత పెన్షన్ దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ జరపనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం రేగోడ్ మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో చేయూత పెన్షన్ దరఖాస్తుల వెరిఫికేషన్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలం 362 చేయూత అప్లికేషన్ రావడం జరిగిందని అన్నారు ఈ నెల 15 వరకు చేయూత పెన్షన్ కోసం దరఖాస్తులను గ్రామ కార్యదర్శులకు అందజేయాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను ఈనెల 25 వరకు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంపిస్తామని తెలిపారు దరఖాస్తుల వెరిఫికేషన్ కోసం నలుగురు డిజిటల్ అధికారులను నియమించినట్లు తెలిపారు అర్హత ఉంటే మంజూరు అవుతుందని తెలిపారు.